ప్రెస్ రిలీజ్.                    తేది: 13.08.2021

కామారెడ్డి జిల్లాలో ఉన్న నేషనల్ హైవే161 కు సంబంధించిన అరవై ఎనిమిది కిలోమీటర్ల దూరం సంయుక్త సర్వే పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు నేషనల్ హైవే 161 పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అటవీ, రెవిన్యూ, నేషనల్ హైవే అధికారులతో సంయుక్త సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. పోచారం నుంచి నసురుల్లాబాదు వరకు విద్యుత్ సమస్యలపై సర్వే చేపట్టి అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్పార్మర్ల కోసం ఎస్టిమేషన్ వేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ డి. వెంకట మాధవరావు, జిల్లా అటవీ అధికారి నిఖిత, రెవెన్యూ డివిజన్ అధికారులు ఎస్. శీను, రాజా గౌడ్, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్, రెవిన్యూ, ట్రాన్స్కో, నేషనల్ హైవే, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

Dpro..Kamareddy.